

శాంతమ్మ ఒక్కొక్క మె... ...రి.

'ఎన్నాళ్లకు నా జన్మ తరి... దయ కలిగిందా, తండ్రీ, నా మి... ప్రయాణమైన ప్రయాణం! ఈనాటికి ... భాగ్యం కలుగుతూంది. కాకపోతే ఇంటిల్లిపా... మందీ బయలుదేరగా, నాకే ఆ మాయదారి జ్వరం ముంచుకురావాలా? ఆనాడు కక్కీ, నేనూ మిగిలిపోయాం. ఆ తరవాత పెండ్లి కొండమీద చేస్తానని మొక్కుకుందిగా అమ్మ? అదయినా నెరవేరకూడదా? అత్తవారింట అనువాయితీ లేదన్నారు. ఆ తరవాత సంసార సాగరంలో కెరటాల్లా పిల్లలూ, చదువులూ సంబంధాలూ, పెండ్లిండ్లూ, పేరంటాలూ, ఉద్యోగాలూ వ్యాపారాలూ, కష్టాలూ సుఖాలూ! చివరకు ఒకనాడు ఆయనకూడా ఆ ప్రవాహంలోనే కొట్టుకుపోయారు!" కళ్లలో నీళ్లు తిరిగాయి శాంతమ్మకు. తలపైన చెంగు బాగా ముందుకు లాక్కుని కళ్లు ఒత్తుకుంది. 'ఏమయితేనేం? ఈ నాటికి, స్వామీ, కళ్లారా నిన్ను చూడబోతున్నాను. నాకు జీవితంలో మిగిలిన కోర్కె ఇదొక్కటే, తండ్రీ!' చేతులు జోడించింది శాంతమ్మ.

ఆమె ఎప్పుడో ఎక్కడో ఆలోచిస్తూ అడుగులో అడుగు వేస్తున్న అరవింద, 'ఏడుకొండలస్వామీ! నా పండు, నా కొండ, నా పిచ్చితండ్రి, నా [illegible]

